నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

శనివారం 4 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 4, 2023 | JANAGAON | పేజీలు : 8 PAGES



పెంబర్తిలో బతుకమ్మలు, బోనాలతో ర్యాలీగా వస్తున్న ప్రజలు

# కారు.. ప్రచార హోరు

### పక్కా ప్రణాళికతో దూసుకెళ్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు

### అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రధాన అస్త్రాలు

- జనగామలో పల్లె, పట్నంలో 'పల్లా'
- చేర్యాలలో కుటుంబ సభ్యులతోపాటు ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, తాటికొండ ప్రచారం
- పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఎర్రబెల్లి, కడియం ప్రజలతో మమేకం
- బతుకమ్మలు, బోనాలతో ఘన స్వాగతం

2లో




అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. సీఎం కేసీఆర్ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తుండడంతో ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తున్నది. మరోవైపు గ్రామాల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తూ మమేకమవుతున్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతోపాటు రానున్న ఐదేళ్లలో అమలు చేసే అంశాలపై కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. కారు ప్రచార జోరులో ఉండగా, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు డీలాపడుతున్నారు. జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. శుక్రవారం చేర్యాల పట్టణంలో ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, తాటికొండతోపాటు పల్లా కుటుంబ సభ్యులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల్లో ప్రచారం కొనసాగిస్తున్న అభ్యర్థులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, కడియం శ్రీహరికి ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు.

*-జనగామ, నవంబర్ 3 (నమస్తేతెలంగాణ)*



గుడికుంట తండాలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## గిరిజనుల మధ్య చిచ్చుపెడుతున్న కాంగ్రెస్

- ఎస్టీలను వర్గీకరిస్తామంటున్న రేవంత్‌రెడ్డి ఓ రాజకీయ బ్రోకర్
- వ్యవసాయానికి మూడు గంటలు కరెంట్ చాలన్నందుకు బుద్ధి చెప్పాలి
- ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

8లో



చేర్యాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా సతీమణి నీలమ, తనయుడు అనురాగ్‌రెడ్డి

## యువతను బలితీసుకున్న కాంగ్రెస్‌ను నమ్మొద్దు

- సీఎం కేసీఆర్ పాలనలో రైతే రాజు.. ఇంటి పార్టీ బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి.. బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం చేర్యాలలో విస్తృత ప్రచారం
- ఓటర్లను కలిసిన ఎమ్మెల్యే తాటికొండ, పల్లా సతీమణి నీలిమ, తనయుడు అనురాగ్‌రెడ్డి

6లో



## గ్రామాల అభివృద్ధే ధ్యేయం

- ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో ముందుంచుతా
- అవినీతి కాంగ్రెస్, మతోన్మాద బీజేపీకి గుణపాఠం చెప్పాలి
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

8

ఇబ్రహీంపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

## తొలి రోజు రెండు నామినేషన్లు

- స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ స్థానాలకు ఒక్కొక్కటి దాఖలు
- జనగామ స్థానానికి నామినేషన్లు నిల్

8



జనగామ ఆర్డీవో కార్యాలయంలో ఆర్వో, ఎన్నికల అధికారులు